నేడు తునిలో యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం తునిలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా నాయకులు ఐ.ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.సూరిబాబు అధ్యక్షతన అతిథి కన్వెన్షన్ హాల్‌లో ఈ కౌన్సిల్ సమావేశం జరుగుతుందన్నారు. జిల్లాలోని 25 మండలాలకు చెందిన పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికుంటారని వివరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు(ఐవి), యుటిఎఫ్ సీనియర్ నాయకులు గారా చిట్టిబాబు, వర్మ, సత్తిరాజు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఉత్సాహంగా.. బాలోత్సవం..

- 3వ గోదావరి బాలోత్సవం ప్రారంభం
- బాలోత్సవ థీమ్ సాంగ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం సిటీ

పిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో 31 గోదావరి బాలోత్సవంలో మంత్రి దుర్గేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాలోత్సవ పతాకాన్ని గోదావరి బాలోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, ఆహ్వాన సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌వివి.కృష్ణకుమార్ ఆవిష్కరించారు. అనంతరం సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. విద్యాబోధనతో పాటు పిల్లల్లో దాగివున్న సజనాత్మక శక్తులను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, సిసిసి ఎండి పంతం కొండలరావు, ప్రముఖ నాట్యాచారి సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడారు. గోదావరి బాలోత్సవ లక్ష్యాలను ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి వివరించారు. బాలోత్సవం థీమ్ సాంగ్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కె.వాసుదేవరావు, ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపాద్యం, ఎల్‌ఐసి సీనియర్ మేనేజర్ సత్యనారాయణ సాహు, బాలోత్సవం నిర్వాహకులు టి.క్రాంతికుమార్, ఆర్గనైజర్లు నవీనకుమారి, కోలా సత్యనారాయణ, పువ్వుల ఆనంద్ పాల్గొన్నారు.

గోదావరి బాలోత్సవంతో పండగ వాతావరణం

రాజమహేంద్రవరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న బాలోత్సవంతో విటి డిగ్రీ కళాశాల ప్రాగణం పండగ వాతావరణాన్ని తలపిస్తోంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తరలి వచ్చిన విద్యార్థులతో కళాశాల మైదానం కళకళలాడింది. వివిధ వేషధారణలతో పిల్లలు ఒకే చోట చేరడం, తమ కోసం ఏర్పాటు చేసిన స్టేజీల వద్ద ఒకరిని, మరొకరు పలుకరించుకుంటూ సందడి చేశారు. పిల్లల పండుగకు ముందు నుంచే నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కళాశాల ప్రాగణం ప్రారంభంలోనే రెండు రోజుల ప్రోగ్రాలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. సీనియర్, జూనియర్స్ ప్రోగ్రాంలను విడివిడిగా ఏర్పాటు చేసారు. ఆయా ప్రోగ్రామ్‌లకు అనుభవజ్ఞులైన జడ్జిలను నియమించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏవిధమైన ఇబ్బందులూ కలుగకుండా స్టేజ్‌ల వద్దే కుర్చీలు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారు. వాలంటర్ల ద్వారా ఈ హెల్ప్‌లైన్ నుండి సేవలు అందించారు. విద్యార్థుల కోసం ప్రతేక టాటూ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా టాటూలు వేయించారు. ఈ టాటూ సెంటర్ ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యార్థులతో సందడిగా ఉంది. ఉత్సవాలకు హాజరైనవారందరికీ ఉచిత భోజన సదుపాయాలు కల్పించారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు, పెద్దలు

బాలోత్సవానికి తరలి వస్తున్న చిన్నారులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

బాలోత్సవం చాలా బాగుంది

బాలోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శనివారం మంచి వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ భయటకు వస్తుంది. రెండో రోజు కూడా కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. విద్యార్థులు తమ ప్రతిభను తెలియపర్చుడంతో పాటు ఆనందంగా గడిపారు.

- రత్నం టీచర్, వెంకాయమ్మపేట, ఎంపిపి స్కూల్

పిల్లల్లో చురుకుదనం పెరుగుతుంది

ఇటు వంటి కార్యక్రమాలలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో భయం పోతుంది. తద్వారా చురుకుదనం పెరుగుతుంది. విశాలవంతమైన కళాశాల ప్రాగణంలో మంచి వాతావరణంలో ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకునే పరిస్థితులు కల్పించారు. భవిష్యత్తులో ఇదే తరహాలో నిర్వహించాలి.

-శ్రీదేవి, హెచ్ఎం, కడియం మండలం

నిర్వాహకులకు అభినందనలు

బాలోత్సవ మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. అందుకు నిర్వాహకులతో పాటు వారికి సహాయ సహాకారాలు అందించిన వాలంటీర్లు, జడ్జిలకు ప్రత్యేకంగా అభినందలు. తొలి రోజు కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకూ ఎటువంటి ఇబ్బందులూ లేవు. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ పాటించారు.

-పిఎస్.రవికాంత్, సీనియర్ జర్నలిస్టు.

చాలా ఆనందంగా ఉంది

పాఠశాల స్థాయి విద్యార్థులతో ఒకే ప్రాగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభపరిణామం. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఒకే చోటకు చేర్చి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహకులు మంచి కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజు కూడా ఇదే వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది.

-జడ్జి రేలంగి ఉదయ భాస్కర్

వేతనాలు పెంచే వరకూ పోరాటం

ప్రజాశక్తి - కాకినాడ

ఆశ వర్కర్ల వేతనాలు పెంచే వరకూ పోరాటాలు సాగించాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా 6వ మహాసభ స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం జరిగింది. తొలుత సీనియర్ కార్యకర్త మేరీ నిర్మల అనంతకుమారి జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ గత ఆరేళ్ల నుంచి ఆశా వర్కర్స్‌కి ప్రభుత్వాలు వేతనాలు పెంచలేదని అన్నారు. కానీ నిత్యవసర సరుకుల ధరలు మాత్రం అనేకరెట్లు పెరిగాయన్నారు. తక్షణం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ వర్క్‌ల పేరుతో ఆశాలపై వేధింపులు ఆపాలని, ఎన్నికల ముందు చేసిన పోరాటం ఫలితంగా రాసి

మాట్లాడుతున్న జిల్లా గౌరవ అధ్యక్షురాలు బేబీరాణి

ఇచ్చిన హామీల మేరకు తక్షణం ఆదేశాలు విడుదల చేయాలని కోరారు. ఆశా కార్యకర్తలకు గ్రాడ్యుటీ చెల్లించాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, ఆశాలు ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో కుటుంబంలోని సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ఆశాల సమస్యలపై డిఎంహెచ్ఒ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించాలని పై డిమాండ్ల సాధనకోసం అలుపెరుగని పోరాటాలకు ఆశాలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు 68 పిహెచ్‌ల నుంచి నాయకులు హాజరయ్యారు. ఎపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రవతి సౌహార్ద సందేశం ఇచ్చారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ఆర్. నాగలక్ష్మి

సిహెచ్.పద్మావతి

ఎన్.లలిత

సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా జి.బేబీరాణి, అధ్యక్షురాలిగా రాయుడు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమళ్ల పద్మ, కోశాధికారిగా నొక్కు లలిత, ఆఫీస్ బేరర్స్‌గా ఎం.లక్ష్మీ, ఎం.భారతీప్రియ, ఎన్.ఉమాదేవి, ఎం.ఆశాజ్యోతి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి, ఎల్.దుర్గాదేవి, వర్కింగ్ కమిటీ సభ్యులతో కలిసి 21 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - పిఠాపురం

విద్యారంగంలో మతోన్మాద విధానాలను తిప్పకొట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ పిలుపునిచ్చారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 30వ జిల్లా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్ వరకూ విద్యార్థి ప్రదర్శన సాగింది. అనంతరం ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్‌లో మండలం అధ్యక్షురాలు జి.చిన్ని అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద విధనాలు అమలు చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని, ఎల్ఒసిఎఫ్ విధానాలను తీసుకొచ్చింద న్నారు. విద్యార్థులో శాస్త్రీయ దృక్పథాన్ని తొలగించి, అశాస్త్రీయ భావాలు చొప్పిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వార పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం భుజాన్ని వేసుకుని అమలు చేస్తుందని విమర్శించారు. ఇందులో భాగమే రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేయడం కోసం ప్రయత్నం చేస్తోందన్నారు. పీజీ విద్యార్థులకు గుదిబండగా ఉన్న జిఒ నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ అవతరణ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించి విద్యార్థులందరూ, రాజకీయ నాయకులుగా తయారు కావాలని పిలుపునిచ్చారని, కానీ విద్యాసంస్థల్లో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే విద్యాసంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగసూరిబాబు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల కోసం పట్టించుకోని డిప్యూటీ సిఎం రాష్ట్రంలో ఉన్న సమస్యలు అన్నింటిని నేనే పరిష్కారం చేస్తున్నానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పిఠాపురం నియోజవర్గంలోని ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు సాగిస్తున్నారన్నారు. గొల్లప్రోలు జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి, నూతన భవన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉప్పాడ కొత్తపల్లి మండలానికి ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండలం కార్యదర్శి కె.సిద్దు సభను ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయిత్, అమృత, నాని, సంతోష్, జైరామ్, వడ్డి కాసులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై తమ అర్జీలను సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తులు, ఇంటి స్థలం, రేషన్ కార్డు, దివ్యాంగులు, వితంతువు, వృద్ధాప్య పింఛన్ల వంటి అంశాలపై మొత్తం 28 అర్జీలు అందాయి. వాటిలో 9 అర్జీలను సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదించి పరిష్కరించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణ్‌మూర్తి, నాయకులు న్యూటన్ ఆనంద్

అర్జీలను స్వీకరిస్తున్న కార్యాలయ ఇన్‌ఛార్జ్

తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రజాదర్బార్‌ను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, గత 31 వారాల్లో అనేక సమస్యలకు పరిష్కారాలు చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జున్నూరు బాబ్జి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, హరి, డిఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల అనిల్, కొండబాబు, ఐటిడిపి నాయకులు పాలిక సతీష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతన్న ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కరప

రాష్ట్రంలో రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శనివారం మండలంలోని యండమూరు గ్రామంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మారెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధర వంటి ఐదు కీలక అంశాలను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు ఈ అంశాలను ఆచరిస్తే లాభదాయక వ్యవసాయం సాధ్యమౌతుందన్నారు. వ్యవసాయంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా యంత్రాలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.సత్య, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నాయకులు పెంకే శ్రీనివాస్‌బాబు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, కడలి ఈశ్వరి, రంభాల వెంకటేశ్వరరావు, భోగిరెడ్డి కొండబాబు, ఎఎంసి ఛైర్మన్ ముద్రగడ రమేష్, అధికారులు పాల్గొన్నార.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

భారీ వాహనాల అడ్డగింత

ప్రజాశక్తి - రౌతులపూడి

అనకాపల్లి జిల్లా నుంచి రవాణా సాగుతున్న లెటర్ రైట్ వాహనాలు, స్టోన్ క్రషర్ వాహనాలను ఎస్ పైడిపాల గ్రామస్తులు శనివారం నిలిపివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ భారీ వాహనాల రద్దీతో వాయు, శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. దీంతో అనేక మంది రోగాల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాల రవాణాకు ప్రత్యేక రహదారి ఏర్పాటు చేసుకున్న తరువాతే వాహనాలను రవాణా చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చించారు. బరువుతో ఉన్న వాహనాలను వదిలివేయాలని సూచించడంతో ప్రజలు ఆ వాహనాలను వదిలివేశారు. అనంతరం భారీ వాహనాలను నిర్వాహకులు వేరే గ్రామం మీదుగా రాకపోకలకు మళ్లించారు

వల్లభునికి రూ.2.10 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.2.10 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయన కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్లు ద్వారా రూ.1,27,770, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,138, కేశఖండన ద్వారా రూ.7,280, తులాభారం ద్వారా రూ.300, లడ్డు ప్రసాదం ద్వారా రూ.16,845 వెరసి రూ.2,10,333 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు గ్రామంలోని మండల పరిషత్ మోడల్ పాఠశాలను ఎంపిడిఒ జె.శ్రీనివాస్ శనివారం సందర్శించారు. గ్యారంటీ ఫౌండేషనల్ లిటరసీ న్యూమార్సీలో భాగంగా విద్యా అంశాలను పరిశీలించి తరగతులు వారీగా విద్యార్థుల సామర్థ్యాలను, డైట్ విద్యార్థుల ట్యాబ్‌ల వినియోగాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులు చదువు పట్ల మక్కువతో ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంఇఒ కెబి.కృష్ణవేణి, స్టేట్ రిసోర్స్‌పర్సన్ కె.విజయలక్ష్మి పాఠశాల హెచ్ఎం వాకాడు వెంకటరమణ, రాంబాబు, దేవి పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల భద్రతపై తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రయివేట్ పాఠశాలల బస్సుల భద్రతపై పెద్దాపురం ఎంవిఐ కె.ప్రసాద్ శనివారం తనిఖీలు చేశారు. గోకవరం రోడ్డులో స్కూల్ పిల్లలను తీసుకు వెళ్తున్న బస్సులను ఆపి ఫిట్‌నెస్, తదితర రికార్డులను పరిశీలించారు. పిల్లలను బస్సు కండిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. బస్సులను జాగ్రత్తగా నడపాలని సూచించారు.

కార్టూన్ 'నిజం'



ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి!

అసైన్‌మెంట్ చట్ట సవరణను విరమించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

పేదలకు ద్రోహం చేసే అసైన్‌మెంట్ చట్ట సవరణను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డి దారిన 99 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి రాష్ట్ర క్యాబినెట్ 9/77 అసైన్డ్ చట్టాన్ని పెత్తందారులకు అనుకూలంగా సవరించడం దారుణమన్నారు. రాష్ట్ర కేబినెట్ చేసిన ఈ సవరణతో 13 లక్షల ఎకరాలు ఆక్రమణకు గురైన అసైన్డ్ భూములను పెద్దలకు 99 సంవత్సరాలు లీజు పేరుతో పెద్దలకు కట్టబెట్టేందుకేనని విమర్శించారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములను అమ్మకాలు, కొనుగోలు చేయరాదన్నారు. ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదన్నారు. కానీ

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్రీ హోల్డ్ నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆక్రమణదారులకే భూములు కట్టబెట్ట పూనుకుందన్నారు. దీనివల్ల లక్షలాది దళిత, బలహీన వర్గాల కుటుంబాలు భూములు కోల్పోతారన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు తీవ్రమైన ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.సింహాచలం, కరణం ప్రసాద్ పాల్గొన్నారు.

నండూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

కమ్యూనిస్టు ఉద్యమ తొలి పూర్తికాలం కార్యకర్త నండూరి ప్రసాదరావుకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం సుందరయ్య భవన్‌లో నండూరి 24 వర్ధంతిని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత నండూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు దువ్వా శేషబాబ్జి, కె.సత్తిరాజు మాట్లాడారు. ముఖాస జమీందారీ కుటుంబంలో జన్మించిన నండూరి తన వాటాగా వచ్చిన ఆస్తిని పార్టీకి రాసి ఇచ్చేశారని తెలిపారు. తెలుగు నేలపై 1934లో కమ్యూనిస్టు ఉద్యమంలో తొలి పూర్తికాలం కార్యకర్తగా కృషి ప్రారంభించి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. ఎర్రజెండా చేతబట్టి కడవరకు కష్టజీవుల పక్షాన నిలబడిన ధన్యజీవి అని కొనియాడారు. రాజ్యసభ సభ్యుడిగా, ఎంఎల్‌సిగా ప్రజావాణిని వినిపించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటితరం కార్యకర్తలు ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.రాజ్ కుమార్, మలకా వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్.వేణు, మేడిశెట్టి వెంకటరమణ, కె.సత్తిబాబు, చంద్రమళ్ళ పద్మ, యు.సత్యనారాయణ, టి. రాజా, భారతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం శ్రేణులు

నేరాలు ఘోరాలు

6 కేసుల్లో 12 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో నమోదు అయిన ఆరు కేసుల్లో 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పి జి.బిందుమాదవ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వివిధ కేసుల్లో 350 గ్రాముల బంగారం, 12 కిలోలు 400 గ్రాముల వెండి ఆభరణాలు సహా మొత్తం రూ. 59.60 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో రూ.40 లక్షల విలువైన బంగారు భరణాలు, రూ.19.60 లక్షల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. అన్నవరం ఇంటి దొంగతనం కేసులో 172 గ్రాములు బంగారం, 1.4 కిలోల వెండి వస్తువులు ఉన్నాయన్నారు. ప్రత్తిపాడు గోల్డ్ షాప్ దొంగతనం కేసులో 11 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో 11 మంది నిందితులుగా ఉన్నారని, వీరిలో ఏడుగురు కార్ గ్యాంగ్, నలుగురు లోకల్ గ్యాంగ్), 9 మందిని అరెస్ట్ చేయగా, ఇద్దరు కార్ గ్యాంగ్ పరారీలో ఉన్నారన్నారు. ప్రధాన నిందితుడి వాంగ్మూలం ఆధారంగా తాడేపల్లిగూడెం మండలంలో కర్రి సాయి చంద్రారెడ్డి ఇంటి వద్ద నుంచి 11 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఇంకా నలుగురు నిందితులు అరెస్టు కావాల్సి ఉందని తెలిపారు. జగ్గంపేట, తుని, విజయవాడ పరిధిలో జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ కేసుల్లో జగ్గంపేట పోలీసులు మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారన్నారు.

దొంగల గ్యాంగ్ అరెస్ట్

జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో నమోదు అయిన 4 కేసులకు సంబంధించిన 176 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళా నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులను విజయవంతంగా ఛేదించినందుకు ఎస్పి ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కెవి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలోని తులసి సత్యనారాయణ తాటాకు ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయింది. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే ఇంటిలోని అన్ని సామాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు.

మహిళ పర్సులో బంగారం చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయంలో శనివారం ఒక మహిళ ప్రదక్షణలు చేస్తుండగా ఆమె పర్సులో ఉన్న 20 గ్రాముల బంగారు నెక్లెస్‌ను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు హైదరాబాదుకు చెందిన పున్నపు శివలక్ష్మి శనివారం వచ్చింది. ఆమె ఆలయ మడవీధులలో ఆమె మెడలో ఉన్న 20 గ్రాముల బంగారపు నెక్లెస్‌ను పర్సులో పెట్టుకుని ప్రదక్షణ చేస్తోంది. ఈ విషయాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్ద ఉన్న పర్సును దొంగలించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఐటిడిఎ ఏర్పాటుకు కేంద్రం సానుకూలం

ప్రజాశక్తి - కాకినాడ

శంఖవరం మండలంలోని పెద్ద మల్లాపురం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి శుక్రవారం లిఖితపూర్వక సమాధానం వచ్చిందని తెలిపారు. ప్రత్తిపాడు నియోజవర్గంలోని నాలుగు మండలాల్లోని గిరిజన గ్రామాలతోపాటు, కోటనందూరు మండలంలో గిరిజన గ్రామాలతో కలిపి నూతన ఐటిడిఏ ఏర్పాటు చేయాలని స్థానిక గిరిజనులు పోరాటం చేస్తున్నారన్నారు, ప్రస్తుతం రెండు నియోజకవర్గాల్లో 5 మండలాల్లో ఉన్న 59 గిరిజన గ్రామాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 18,440 పైబడి గిరిజనులు ఉన్నారని, ఈ గ్రామాలు ప్రస్తుతం రంపచోడవరం ఐటిడిఏ పరిధిలో ఉన్నాయన్నారు. అయితే జిల్లాల పునర్విభజన తర్వాత రంపచోడవరం ఐటిడిఏ అల్లూరి సీతారామరాజు జిల్లాలో విలీనం కావడంతో సమస్య మరింత జటిలమైందన్నారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు నూతన ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ ఏడాది అక్టోబర్‌లో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, సిఎం చంద్రబాబు నాయుడు సైతం కేంద్రానికి లేఖ రాసినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి పెద్ద మల్లాపురం కేంద్రంగా నూతన ఐటిడిఏ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని లేఖను పంపించినట్లు ఆయన తెలిపారు. తాజాగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు రాయడం జరిగిందన్నారు. నూతన ఐటిడిఏ ఏర్పాటు ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గిరిజనుడికి చేరే అవకాశం ఏర్పడుతుందన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. స్వమిత్వ సర్వే పురోగతిపై కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి యాజమాన్య హక్కులను అందించ డానికి భారత ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రారంభిం చిందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 217 రెవెన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెక్టరైజేషన్ ప్రక్రియ 65 శాతం పూర్తి అయ్యాయిందని తెలిపారు. డిసెంబర్ 02 నాటికి వెక్టరైజేషన్ ప్రక్రియ తప్పనిసరిగా నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

పాలకుల నిర్లక్ష్యం...రోగులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలకుల నిర్లక్ష్యపు జబ్బు రోగులకు ఇక్కట్లను తెచ్చిపెడుతోంది. ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవలందించాల్సిన ప్రభుత్వ వైద్యం క్రమంగా దూరమవుతోంది. రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో కాలం చెల్లిన మందులు పంపిణీ చేస్తున్నారని ఇప్పటికే విమర్శలు మూటగట్టుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్పందించినా..స్థానిక నాయకులు నోరు మెదకపపోవటం చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది. మరోవైపు ఆస్పత్రి సూపరింటెండెంట్ తన పారదర్శకతను చాటుకునేందుకు చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. ఎపిఎంఎస్ఐడిసి అధికారి డ్రగ్‌స్టోర్‌లో జరిపిన విచారణలో ఫార్మ సిస్టుల పనితీరును పర్యవేక్షిం చాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. మరోవైపు కాకినాడ జిజిహెచ్‌లో నగదు మామూళ్లు చెల్లించ నిదే అక్కడ వైద్యం లభించటం లేదని రోగులు వాపోతున్నారు. ఈ అక్రమ వసూ ళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుం దనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇంకో వైపు కార్మికులకు సంజీవని అయిన ఇఎస్ఐ ఆస్పత్రి పైన పటారం..లోన లొటారం అన్న చందంగా తయా రైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఆస్పత్రిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవలె ప్రారంభించారు. అయితే సిబ్బంది నియామకం, ఆస్పత్రి అవసరాలకు కావల్సిన సామాగ్రి, కీలకమైన మందులు ఇవ్వడం లేదని సుస్పష్టం. పాలకులు ఇప్పటికైనా బాధ్యతా యుతంగా వ్యవహరించి ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ చేయాలి.

జిల్లాలు మూడు కాదు.. నాలుగు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తాజాగా నాలుగు జిల్లాలుగా రూపాంతరం చెందటం చర్చనీయాంశమైంది. గతంలో కాకినాడ కేంద్రంగా పరిపాలన సాగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం 2022లో కాకినాడ, రాజమహేంద్రవరం, కోనసీమ పార్లమెంట్ నియోజకవర్గాలతో మూడు జిల్లాలుగా ప్రకటిం చింది. అయితే కొన్ని మండలాలు జిల్లా కేంద్రాలకు సుదూర ప్రాంతాలలో ఉండటంతో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అక్కడక్కడా ఉద్యమాలు సైతం జరిగాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎట్టకేలకు మార్పు లు, చేర్పులకు తెరతీసింది. తాజాగా రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించటంతో పాటు కాకినాడ డివిజన్‌లో ఉన్న సామర్లకోటను పెద్దాపురం డివిజన్‌లో కలిపారు. కోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయనున్నారు. తాజాగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను ఏ మేరకు పరిశీలిస్తారో వేచి చూడాల్సి ఉంది.

ఊరించి..ఉసూరుమనిపించి

డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ పర్యటన కోనసీమ రైతులను ఊరించి ఉసూరు మనిపించా రనే అభిప్రాయం వ్యక్తమైంది. రొయ్యల చెరువుల కారణంగా కొబ్బరితోటలు ధ్వంసం అయిపోతున్న నేపథ్యంలో చేపట్టిన ఈ పర్యటనలో పవన్ ఎటు వంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవటం రైతులను నిరాశకు గురి చేసింది. తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందని, గత ప్రభుత్వమే దీనికి కారణమని,

తానేమి ముఖ్యమంత్రిని కాదంటూ చేసిన వాఖ్యలు విమర్శలకు దారి తీశాయి. రొయ్యలసాగు ప్రారంభమైనప్పటి నుంచి భూ గర్భ జలాలు కలుషితమై కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చిత్తశుద్ధితో సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన పాలకులు రాజకీయ ప్రయోజనం కోసం ప్రాకులాడటం రైతులను ఆలోచింప చేసింది.

ఉత్సాహంగా బాలోత్సవం

గోదావరి బాలోత్సవం ఉత్సాహంగా ప్రారంభమైంది. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ఈ వేడుకలకు వేదికైంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తొలి రోజు 5 వేల మంది విద్యార్థులు హాజరై వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల ఆటలు, పాటలతో కందుకూరి విద్యా సంస్థల ప్రాంగణం మార్మోగింది.

కౌన్సిల్, మండల పరిషత్ సమావేశాలు

జిల్లాలోని పలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలతోపాటు, మండల పరిషత్ సమావేశాలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశానికి టిడిపి కౌన్సిలర్లు బలుసు వాసు, గొర్రెల జయలక్ష్మి, వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరిన కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి మాత్రమే హాజరయ్యారు. అరగంటసేపు వేసినప్పటికీ కోరం లేకపోవడంతో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఛైర్‌పర్సన్ అరుణ ప్రకటించారు. కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా పడిన నేపథ్యంలో ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ మీడియాతో మాట్లాడారు. పట్టన అభివృద్ధికి పాలకవర్గం సభ్యులు సహకరించాలని కోరారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సత్తిబాబు అధ్యక్షతన మండల పరిషత్ బడ్జెట్ సమావేశం జరిగింది. ఎటువంటి చర్చ లేకుండానే 2026 -27 అంచనాల మిగులు బడ్జెట్ రూ.81,600తో సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో ఎంపిడిఒ హిమామహేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు విజ్ఞప్తి మేరకు రాజ్ చెరువును రజకులకు అప్పగించేలా కౌన్సిల్ తీర్మాణం చేసింది. కేవలం 20 నిమిషాల వ్యవధి లోనే కౌన్సిల్ సమావేశం ముగియడం విశేషం. ఈ సమావేశంలో కమిషనర్ పి.శ్రీనివాసంావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **పిఠాపురం** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన జరిగింది. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పను లపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టడంపై వైసిపి, టిడిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. దీనిపై కమిషనర్ పి.రాజు

సామర్లకోటలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ

వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో నెలకున్న పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే అజెండాలోని కొన్ని అంశాలపై ఇరు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు వాదోపవాదాలు జరిగాయి. 29వ వార్డులోని మున్సిపల్ ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించాలనే అంశాన్ని అజెండాలోకి తీసుకురాక పోవడంపై కౌన్సిలర్ రాయపరెడ్డి పావని ఛైర్‌పర్సన్ పోడియం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

ఐక్య క్రిస్మస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని దొంతమూరు గ్రామంలో పిఠాపురం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశం జరిగింది. వచ్చే నెల డిసెంబర్ 2న పట్టణంలో జరిగే 18వ ఐక్య క్రిస్టమస్ పోస్టర్‌ను రెవరెండ్ డాక్టర్ సిహెచ్. శ్యామ్‌షన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.ఎలిషా మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న ఐక్య క్రిస్టమస్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ విక్టర్ సామ్యూల్, క్రైస్తవ, ఫెలోషిప్ నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ డిఇగా డిఎస్.ప్రకాశరావు అందించిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. శనివారం స్థానిక వెనుకబడిన తరగతుల కమ్యూనిటీ భవనంలో కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రకాశరావు ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశరావుని పూలమాలలు, సాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మేనేజర్ జ్యోతిరాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

టీచర్ జయలక్ష్మి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీలపల్లి పాఠశాల టీచర్ గిరి జయలక్ష్మి సేవలు అదర్శనీయమని పలువురు కొనియాడారు. శనివారం నీలపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం ఎంఆర్.శేషగిరిరావు అధ్యక్షతన జయలక్ష్మి ఉద్యోగ విరమణ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగాఎంఇఒ ఎ.మంగయమ్మ, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు మాట్లాడారు. నీలపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి దంపతులను ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కా రెడ్డి, గంటా గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన ఎంఎల్ఎ వనమాడి

ప్రజాశక్తి - కాకినాడ

టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ వనమాడి కొండబాబు శనివారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వికలాంగ, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలపై పలువురు వినతిపత్రాలను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యవసాయ విస్తరణాధికారి మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.శివ(40) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన శివ 2011లో వ్యవసాయ విస్తరణ అధికారిగా వ్యవసాయ శాఖలో చేరారు. శంఖవరం, రాజానగరం, రాజమహేంద్రవరం ప్రాంతంలో విధులు నిర్వర్తించారు. ఆయన మృతి పట్ల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సతీష్, కోశాధికారి నాగేశ్వరరావు, రాజమహేంద్రవరం ఎడిఎ కె.సూర్యరమేష్, ఎపిఎన్‌జిఒ జిల్లా ఛైర్మన్ మీసాల మాధవరావు పెద్దిపాలెం చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షులు డి.వేణుమాధవరావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సాస్ ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎయిడ్స్‌పై అవగాహన కలిగించేందుకు స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి (సాస్) అధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో ఈ పోటీలను నిర్వహించినట్లు సాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ యళ్ళ పద్మలత తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వాసంశెట్టి రాజేష్, సాస్ సిబ్బంది సత్యనారాయణ, ఎఎన్ఎం.సత్యవతి, ఫీల్డ్ వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఈశ్వరరావు, బాధితులు

మట్టి తవ్వకాలను నిలువరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములలో అక్రమ మట్టి తవ్వకాలను నిలువరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం పటవల గ్రామానికి చెందిన అసైన్డ్ భూములకు చెందిన వారసులు ఆలపాటి రామకృష్ణ, ఆలపాటి శ్రీనివాసు, చింతా కృష్ణార్జున, చింతా లక్ష్మీనారాయణలతో కలిసి ఆయన తహశీల్దార్ పి.త్రినాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 420-2ఎలో 1977లో పటవల గ్రామానికి చెందిన ఆలపాటి వెంకన్న, చింతా సముద్రం లకు ఒక్కొక్కరికి 0.33 సెంట్లు చొప్పున 0.66 సెంట్లు భూమిని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ముళ్ల పొదలతో ఉండటంతో ఆ భూమిని లీజుకు ఇచ్చారని తెలిపారు. ఆ భూమిని కొందరు అన్యాక్రాంతం చేసి మట్టిని తవ్వి అక్రమంగా తరలించుకుపోతున్నారని అన్నారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు అలీమేథీ

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ పరిశీలకులు అలీ మేథీ అన్నారు. శనివారం సంఘటన సృజన అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నామ న్నారు. రానున్న మున్సిపాలిటీ, పంచాయితీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదేపల్లి సత్యానందం, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మలకల సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్ (సోనీ) పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురం గ్రామానికి చెందిన రైతులకు శనివారం ఆర్ఎస్‌కె వద్ద సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి శ్రీసోమరౌతు రవి విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రాయితీపై మంజూరు చేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పైలా పైడ్రాజు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పైలా నాయుడు, నాయకులు నాగేశ్వరరావు, సత్తిబాబు, రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి - గండేపల్లి

పంచాయతీలు, ప్రభుత్వానికి చెందిన ఖాళీ భూముల్లో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని ఎంపిడిఒ సత్యారెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సత్యారెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ మండల, గ్రామ స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతీ పంచాయతీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యావన వన శాఖ అధికారి శ్రీవల్లి, ఎపిఒ ఎంఆర్.కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోండి...

ప్రజాశక్తి - కాకినాడ

వాస్తవాలు తెలుసుకోకుం డా సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షుడు ధర్మాపై ఎఐటియుసి జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, సెక్యూ రిటీ గార్డ్స్ యూనియన్ కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి సూచించారు. జిజిహెచ్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కొంతమంది సిఐటి యు నిజాయితీని చూసి అనుబంధంగా సంఘాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. మహిళలను గౌరవించడంలో సిఐటియు ముందు వరుసలో ఉంటుం దన్నారు. 3 నెలల క్రితం జరిగిన ఘటనలను చూపించి సిఐటియుపై బురద జల్లే ప్రయత్నాలు మానుకో వాలని తోకల ప్రసాద్‌కి తెలియ చేస్తున్నామన్నారు. కార్మికులకు మేలు చేసి సంఘాన్ని బలోపేతం చేసుకోవా లని హితవు పలికారు. సిఐటియులోకి వస్తున్న కార్మికులను అడ్డుకోవడానికి మహిళలను కించపరచేలా వ్యవహరిం చడం సరికాదన్నారు. ఇంటి వద్ద సమస్యలను డ్యూటీ ప్రదేశంలో తీసుకొచ్చి కార్మికుల మధ్య విభేదాలను సృష్టించడం మంచి పద్ధతి కాదన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 25వ వార్డులో రూ.18 లక్షలతో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ శనివారం మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో నిర్మించాలని సూచించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, ఆరేళ్ల వీరరాఘవ, బొబ్బిలి వీర వెంకట దుర్గా హరిబాబు, బిక్కిన సుబ్బారావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

M.V.O.P.No.468/2022

Between:-
Kona Anantha Padmaja Lakshmi and 2 Others ...Petitioners
And
Yadla Pavan and 2 Others ...Respondents

R6. Gokula Finance Limited, Rep.,by its Manager, Sri Krishna Nilayam 2nd Floor, Sri Gokul TVS, RTC Complex, Internal Road, Rajahmahendravaram, E.G.Dt.

పై నంబరు పిటిషన్‌లో 6వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.12-12-2025సం॥రం** తేదీ **ఉదయం 10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు తీర్మానించెదరు

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)

T.B.K.సత్యేంద్రకుమార్
రాజమండ్రి అడ్వకేట్
28-12-2025 రాజమండ్రి

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

A.R.B.E.P.No.117/2025 in M.V.O.P No.221/2019

Between:-
Godi Prasad Babu ...DHR/Petitioner
And
Shaik Karimulla & Anothers ...JDRs/Respondents

To.JDR1. Shaik Karimulla S/o.Khaja Babu, Muslim, Aged 33 years, Driver of Maruthi Zen LX car bearing No.AP5S6698, D.No.2-4-53/11, Manga Street, Municipal Colony, Amalapuram.

పైనెంబరు ఇ.పి.లో1వ జె.డి.ఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-12-2025 సం॥రం** తేదీ ఉదయం **గం॥10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P.లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

C.దీప్తినీరజ
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
29-11-2025 సెల్.9878422449

In the Court of the VI Additional District Judge at Kakinada

O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Plaintiff
And
Chavvakula Sravani ...Defendant

To. defendant:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

In the Court of the VI Additional District Judge at Kakinada

I.A.No.593/2025, O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Petitioner/Plaintiff
And
Chavvakula Sravani ...Respondent/Defendant

To. Respondent:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

పాము కాటుకు గురైన అంగన్‌వాడీ కార్యకర్త

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో పాము కాటికి ఓ అంగన్ వాడీ కార్యకర్త గురియింది. స్థానిక కారణం గారి తోటలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉదయం అంగన్‌వాడీ కార్యకర్త తలుపులు తెరిచింది. ఈ నేపథ్యంలోనే పై నుంచి ఒక పాము కిందకు దూకింది. అదే సమయంలో అంగన్‌వాడీ కార్యకర్త కాలుపై కాటు వేసింది. వెంటనే స్థానికులు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ తెలిపారు. గ్రామాల్లో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది శని వారం పన్నుల వసూలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఒకరోజే దివిలి గ్రామంలో రూ.68,853 పన్నుల బకాయిలు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి - పెదపూడి

ఉపాధి చట్టంలో పని చేస్తున్న దోమాడ ఫీల్డ్ అసిస్టెంట్ కె.మోహన్‌మణికంఠను సస్పెండ్ చేసినట్లు ఎపిఒ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పని చేయకుండానే మస్తర్లు వేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు డ్వామా పీడీ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులపై అధికారు లు చేసిన విచారణలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

నేను, అనగా షేక్ అంజన్ బిబి, భర్త షేక్ గాలిబ్, ఆధార్‌కార్డు, నెం.610759006941, ఇంటి. నం.3-32/1, సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం నివాసిని. నా తాలూకు ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ నిమిత్తం వేలివెన్ను నుండి ఉండ్రాజవరం వెళుచుండగా, మార్గమధ్యంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనను నా పేరు మీద ఉన్న సర్టిఫికెట్లు దొరికిన యెడల పై అడ్రస్ లోని ఈ క్రింది నెంబర్లు, 9652626605, 9151198357 కు తెలియజేయ గలరు.

షేక్ అంజన్ బిబి
భర్త షేక్ గాలిబ్, ఇంటి.నెం.3-32/1,
సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం.

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్‌జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.31/2025 in O.S.No.30/2020

Between:-
సానబోయిన సత్యనారాయణమూర్తి ...D.Hr
And
1. కముజు వీర వెంకట రామచంద్రరావు తండ్రి సత్యనారాయణ, క్రాపశంకరాయగూడెం, అయినవిల్లి మండలం
2. కముజు దుర్గాలక్ష్మి భర్త వీర వెంకట రామచంద్రరావు, క్రాపశంకరాయగూడెం,అయినవిల్లి మండలం ...J.D.rs

ఈపైన E.P. ని D.Hr, J.D.rs పై డిక్రి బాకీ వసూలుకు నిమిత్తం J.D.rs తాలూకు E.P. ని షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం వేయించి వసూలు ఇప్పించుమని మున్నగు పరిహారములు కోరుచు దాఖలు చేసియున్నారు.సదరుJ.D.rs తాలూకు ఈదిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్తికి (E.P.Schedule Property) వేలం నిమిత్తం వాయిదా **ది.15-12-2025**వ తేదీ అయివున్నది. వాయిదా రోజు ఉదయం **గం॥10.30ని॥** లగాయతు పై కోర్టు నందు పై కోర్టు వారిచే వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారు స్వయంగా వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. వివరములకు శ్రీ కోర్టువారి నజారత్ ఆఫీసు నందు గాని, D.Hr,అడ్వకేట్స్ వారి ఆఫీసును సంప్రదించి తెలుసుకోవచ్చును.

(E.P.Schedule Property)
(వేలం ఆస్తి వివరం)

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా (పూర్వం తూర్పుగోదావరి జిల్లా) ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రీ, కొత్తలంక గ్రామం తాల్కూ, జిరాయితీ, పల్లం భూమి య.0-50 సెంట్లు, రి.స.నెం.643/1 నకు హద్దులు.
తూర్పు : కంచర్ల సూర్యనారాయణ మూర్తిగారి భూమి, **దక్షిణం** : కోర్ల సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం** : కంచర్ల సూర్యనారాయణ మూర్తి గారి భూమి, **పడమర** : పితాని చంద్రరావు గారి భూమి ఈ హద్దులు మధ్య య.0-50సెంట్లు పల్లం భూమి నానాఫల వృక్షములు మామూలు వీధి మార్గము సర్వం సహా.

D.Hr Value : Rs.5,00,000/-
Amin Value : Rs.15,00,000/-
J.Dr. Value not known

కుచ్చర్లపాటి తాతాంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
కుమారి మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.28-11-2025 9440041751,9440528135

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

E.P.No.49/2013, O.S.No.113/2010

Between:-
మారిశెట్టి సత్తిరాజు ...పిటిషనరు / D.H.R
మరియు
పందు జాన్‌బాబు And Another ...రెస్పాండెంట్లు / J.D.R.s

To.
1. పందు జాన్‌బాబు తండ్రి ముసలయ్య, కూనవరం గ్రామం, ఉప్పలగుప్తం మండలం
2. బొంతు సోమబ భర్త పందు జాన్‌బాబు
-do- -do-

పై దావా డిక్రి బాకీ వసూలు నిమిత్తం E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి రెస్పాండెంట్లుకు చెందినది కోర్టులో వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషను దాఖలు చేయగా కోర్టువారి ప్రొసీడింగ్సు ప్రకారం రెస్పాండెంట్లుకు ఆర్డరు 21 రూలు 66 సి.పి.సి వేలం నోటీసు ఆర్డరు యిచ్చినందున రెస్పాండెంట్లుకు కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఉత్తర్వులు యిచ్చియున్నారు. **ది.04-12-2025** సం॥తేదీన ఉదయం **గం॥10.30 ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరిజిల్లా (ప్రస్తుతం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా) కూనవరం పంచాయితీ ఉప్పలగుప్తం మండలం 1/3rd వాటా in RCC బిల్డింగు BEARING యింటి నెంబరు 1-06 య.0.06 సెంట్లులో R.S.No.153/1 కు హద్దులు.
తూర్పు : బొంతు ప్రసాదు భూమి
దక్షిణం : పెయ్యల వీర రాఘవులు మరియు మెరక జగన్నాథం భూమి
పడమర, మరియు ఉత్తరం : పెయ్యల నరసమ్మ భూమి
పిటిషనరు విలువ : రు.1,50,000/-

నల్లా ప్రభాకర్, నల్లా సురేష్
అమలాపురం పిటిషనర్లు న్యాయవాదులు
ది.28-11-2025 అమలాపురం